18 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

ఆదివారం 2 మార్చి 2025

పేజీలు : 12

## అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

– సమీక్షా సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 10) : జిల్లాలో నమోదైన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. మిగతా 2లో

### నేటి నుండి నెల రోజుల పాటు

## పవిత్ర రంజాన్

- కఠోరమైన ఉపవాస దీక్షలు ప్రారంభం
- ప్రత్యేక ప్రార్థనలకు విద్యుత్ దీపాలతో ముస్తాబైన మసీదులు





ప్రపంచ వ్యాప్తంగా దాన ధర్మాలకు, ప్రత్యేక భక్తి భావాలకు ఎంతో ప్రత్యేకతలు గల మాసం రంజాన్ మాసం ! ఎంతో ప్రీతిపాత్రమైన వరాల వసంతకాలం. నిండుగా నెల రోజుల పాటు ఎంతో నియమ నిష్టతో ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాహ్ కు దగ్గరయ్యే ఆధ్యాత్మిక మార్గం. 30 రోజుల ఉపవాస దీక్షలు నేటి నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా రంజాన్ మాసం పవిత్రత, ఉపవాస దీక్షల ప్రాధాన్యత, ఈద్ – అల్ – ఫితర్ విశిష్టత.. తదితర విషయాల గురించి సంక్షిప్తంగా తెలుసుందాం. 3 లో

### పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు...

## పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు
- పరీక్షలు జరిగే ప్రదేశాలలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలి
- రంగారెడ్డిలో మొత్తం 185 ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు
- ఇంటర్ మొదటి, రెండవ వార్షిక పరీక్షలకు 1,47,211 మంది విద్యార్థులు
- 10వ తరగతి వార్షిక పరీక్షలకు 51794 మంది విద్యార్థులు
- మొత్తం 249 పరీక్ష కేంద్రాలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 10) : జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నాడు కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ నారాయణ రెడ్డి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగతా 2లో

## అధికారుల నిర్లక్ష్యంతో అంగన్వాడి కేంద్రంలో కుళ్లిపోయిన గుడ్లు సరఫరా



కుళ్లిపోయిన కోడి గుడ్డు

చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 01): గర్భిణీ స్త్రిలకు,చిన్న పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం కోసం బాలామృతం పథకం ద్వారా ప్రభుత్వం కోడిగుడ్లను పంపిణీ చేస్తుంది. అలాంటి కోడి గుడ్లు పూర్తిగా కుళ్ళిపోయినా గుడ్లు పంపిణీ చేసిన ఘటన మండల పరిధిలోనీ వితలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కొన్ని ఏజెన్సీల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు కోడిగుడ్లను ప్రభుత్వం సరఫరా చేయడం ద్వారా వితలాపూర్ గ్రామంలో గుడ్లను అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు పంపిణీ చేశారు.వాటిని ఇంటికి తీసుకు వెళ్లిన తరువాత కుళ్ళిపోయిన వాసన రావడంతో మిగతా 3లో

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీ

– వేసవిలో నివారణకు ప్రణాళిక సిద్ధం : జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ..



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( మార్చి 01): ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం) క్రమబద్ధీకరణ రుసుము చెల్లించిన వారికి 25% రాయితీ లభిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో దరఖాస్తు చేసినవారిలో అర్హులైన వారి దరఖాస్తులను పరిశీలించి, మున్సిపల్ అధికారులు స్వయంగా ఫోన్ ద్వారా వారికి సమాచారం అందించాలని సూచించారు. మార్చి 31లోగా రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25% రాయితీ అందించనుంది.ప్రతి మున్సిపాలిటీలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? మిగతా 3లో

## ఇచ్చిన మాట ప్రకారం పనులు చేసుకుంటూ పోదాం

ప్రతిపక్షాల ఆరోపణలను ఖండించండి : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 01): అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ పోదామని, ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి బలంగా తీసుకుని పోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలైన ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, గృహజ్యోతి పథకాలను ఇప్పటికే నెరవేర్చామని, మిగిలిన రెండు గ్యారంటీలను త్వరలోనే అమలు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు మెజారిటీ ప్రజలకు చెందుతున్నాయని, వాటి గురించి కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫల మవుతున్నారన్నారు. చేస్తున్న మంచి పనిని ప్రచారం చేయడంలో కార్య కర్తలు వెనకబడిపోయారని, ఈ విష యమై ఇప్పటికే మండల పార్టీ అధ్యక్షులతో పాటుగా మిగతా 2లో

# ఘనంగా పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

## -పట్నం రాజేందర్ రెడ్డితోనే షాబాద్‌కి గుర్తింపు వచ్చింది





షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 01 ) :షాబాద్ మండల కేంద్రంలోని పి ఆర్ ఆర్ ఎం స్టేడియంలో దిగవంతనేత పట్నం రాజేందర్ రెడ్డి 37 వ వర్ధంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి,షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి రాజేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సభలో వారు మాట్లాడుతూ రాజేందర్ రెడ్డి తోనే షాబాద్ కు గుర్తింపు వచ్చిందని,షాబాద్ ను అభివృద్ధి చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. గత 37 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఆయన చేసిన సేవలకు గుర్తుగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజేందర్ రెడ్డి కి క్రీడలు అంటే ప్రాణం అని ఆయనకు గుర్తుగా షాబాద్ లో స్టేడియం నిర్మాణం జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు 50 లక్షల రూపాయలతో స్టేడియం నిర్మించామని తెలిపారు. రాజేందర్ రెడ్డి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నో కలలు కన్నాడని, దానికి అనుగుణంగా మేము కష్టపడుతున్నామని తెలిపారు. గ్రామాలలోని క్రీడాకారులను గుర్తించడానికి అవినాష్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని,ఆయనకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. క్రీడాకారుల కోసం స్టేడియాన్ని మరింత అభివృద్ధి చేస్తామని దానికోసం అధికారులతో మాట్లాడి నిధులను మంజూరు చేస్తానని పట్నం మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. పేదవారు పెళ్లి చేసుకోవడానికి స్టేడియాన్ని వారికి ఉచితంగా ఇవ్వాలని నరేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం క్రికెట్ లో మొదటి బహుమతి పొందిన శంకర్ పల్లి జట్టుకు 2 లక్షల రూపాయలు నగదు బహుమతి, ద్వితీయ బహుమతి చేవెళ్ల జట్టుకు లక్ష రూపాయల నగదు బహుమతిని అందజేశారు.వాలీబాల్ మొదటి బహుమతి మొయినాబాద్ జట్టుకు 30 వేల రూపాయలు నగదు బహుమతి, ద్వితీయ బహుమతి షాబాద్ జట్టుకు 15 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం పనులు చేసుకుంటూ పోదాం

**మొదటిపేజీ తరువాయి...** కార్యకర్తల సమావేశాలను పూర్తి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత షాద్‌నగర్ నియోజక వర్గానికి రు.506.33 కోట్ల నిధులు పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం మంజూరయ్యాయని తెలిపారు. నియోజక అభివృద్ధి కోసం వీటితో పాటుగా మరో రు. 206.2 కోట్ల నిదుల ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అదేవింగా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరయిన రోడ్లకు సంబందించి రు. 20.5 కోట్లు, షాద్‌నగర్ నుండి అన్నారం జంక్షన్ వరకు రోడ్డు విస్తరన పనుల కోసం రు.50 కోట్లు, జిల్లేడ్ చౌదరిగూడ, నందిగామ మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణ ప్రతిపాదనలు, కొందుర్గులో మినీ స్టేడియం, షాద్‌నగర్‌లో పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల, డయాలసిస్ కేంద్రం, నందిగామ తహశీల్దార్ కార్యాలయం ఇలా పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఓవైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు ప్రతిపక్ష పార్టీలు రోడ్డుపై నిలబడి అసత్యపు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. ప్రతి పక్ష పార్టీల అబద్దాల మాటలకు నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ ఎండగట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్‌కమిటీ వైస్ చేర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మండల పార్టీ అద్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, వీరేశం, జంగ నర్సింహ్మా యాదవ్, రాజు, సుదర్శన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సీతారాం, లింగారెడ్డి గూడ అషోక్ తదితరులు పాల్గొన్నారు.

# పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు... పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈనెల 5 నుండి 25 వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్‌లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసేన రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు తీసుకున్న శిక్షణను అనుసరించి ఎలాంటి పొరపాట్లు జరుగకుండా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించ బోకూడదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా కేంద్రాలలో నిరంతర విద్యుత్ , తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. అవసరమైన చోట ఏఎన్ఎమలను కూడా నియమించాలని జిల్లా వైధ్యాధికారికి ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులకు సూచించారు . పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, రాచకొండ, సైబరాబాద్, పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులతో పాటు పరీక్షలకు అనసరమమైన అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** శనివారం నాడు కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డిసిపిలు శ్రీనివాస్, సునీతల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు,ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో ల్యాండ్ మరియు అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నెల రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, సీ.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. అధికారులు ఎస్.సి.,ఎస్.టి గురుకుల పాఠశాలలను వసతి గృహాలను తరచు తనిఖీలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్.సి.,ఎస్.టిలకు వేధింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు కమిషన్ తరపున తీసుకున్నట్టు తెలిపారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్.సి.,ఎస్.టిలకు సంబంధించిన అన్ని రకాల కేసులను మార్చి నెలాఖరులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రతి నెల రోజులకు ఒకసారి ఎస్.సి.,ఎస్.టి సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీలకు, ఎస్సీ కమిషన్ చైర్మన్ సూచించారు.

జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... భూమి సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీ చేయించి ఎస్.సి.,ఎస్.టి లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్.సి.,ఎస్.టిల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వసతి గృహాల సమస్యల కోసం పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ కు వివరించారు. జిల్లాలో ఉన్న సమస్యలు 31 మార్చి లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, జిల్లా శంకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామరావ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామావేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## – జిల్లాలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా రక్షించాలి – అధికారులకు కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 10) : పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్‌నారాయణరెడ్డి సూచించారు. శనివారం నాడు కలెక్టరేట్‌లో... పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై, ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, సెక్షన్ సూపరిటెండెంట్స్, ఆర్డీఓలు, ఎమ్మార్వో లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తొందరగా పరిష్కారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోజు వారీగా లక్ష్యాన్ని నిర్ణయించుకోని ఈ నెల 15వ తేదీ లోపు పెండింగ్ లేకుండా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా డివిజన్ ల పరిధిలోని ప్రభుత్వ భూములపై ఆర్డీఓ, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే ల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులతో కలిసి ప్రభుత్వ భూములను కాపాడేందుకు 15 రోజుల డ్రైవ్ నిర్వహిం చాలన్నారు. ప్రతి రోజు అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ముందుకెళ్ళాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కూడా మన అధికారులపైనే ఉందని అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమణలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూములను స్పెషల్ డ్రైవ్ లోనే సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూములను గుర్తిస్తూ రాతి కడీలను, సూచిక బోర్డులను, కంచెలు ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురు కాకుండా కాపాడగలుగుతామని సూచించారు. ఆర్డీఓలు క్షేత్రస్థాయిలో పశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా సంబంధిత అధికారులు అందరు సమిష్టిగా పని చేయాలని, అప్పుడే జిల్లాలోని ప్రభుత్వ భూములను కబ్జాలకు గురి కాకుండా కాపాడగలమని ఆదేశించారు. ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, మండల తాసీల్ధారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న పీఎంఆర్ లో ఆర్థరైటిస్ వైద్య శిబిరం

చేవెళ్ల, మేజర్ న్యూస్ (మార్చి 1): ఈనెల 6న గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో ఉచిత ఆర్థరైటిస్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సూపరింటెండెర్ డా.రామకృష్ణారెడ్డి తెలిపారు. నిపుణులైన వైద్య ఉృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో కీళ్లు, మోకాలు, తుంటి నొప్పుల సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మోకీళ్ల మార్పిడి చికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నేటి నుండి నెల రోజుల పాటు పవిత్ర రంజాన్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 1) :** రంజాన్ ఆసాంతం సకల శుభాలలు మానవతా విలువలు చాటిచెప్పే వసంతం. ఈ పవిత్ర మాసంలో పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించింది. ఈ మాసం ప్రారంభం నుంచే షైతాన్లు బంధించబడతాయి. ఈ కారణంగానే రంజాన్లో దాదాపు ఒక్క దుష్కార్యమూ జరగదు. ప్రతి ఒక్కరూ నిష్టాగరిష్టమైన జీవితం గడపడానికే ప్రయత్నిస్తారు. మానవుల మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి ఉపకరించే రోజా వ్రతం ఈ మాసంలోనే విధిగా నిర్ణయించబడింది. షబె- ఖద్ర్ ఈ మాసంలోనే ఉంది. అందుకే దీనికంత పవిత్రత, ప్రాముఖ్యత.

**ఈ నెలంతా ఉపవాస దీక్షలు ఎందుకు ఆచరిస్తారు ?:**

రంజాన్ మూడు దశలున్నాయి. మొదటి దశ కారుణ్యం. రెండవ దశ క్షమాపణ. మూడవ దశ నరకాగ్ని నుంచి విముక్తి. తొలి రోజా ప్రారంభించగానే దేవకారుణ్య వర్షం ప్రారంభమవుతుంది. అలా రెండు, మూడు దశల్లోకి చేరుకునేసరికి మనిషి దేవుని మన్నింపుకు అర్హుడై, చివరికి నరకభయం నుండి విముక్తి లభిస్తుంది. అలాగే దైవదేశ పాలన, క్రమశిక్షణ అలవడతాయి. పేదసాదల ఆకలి బాధలు, వారి కష్టసుఖాలు అర్ధం అవుతాయి. కడుపునిండా తినగలిగి, ఉపవాసం పాటించినప్పుడు ఆకలితో అలమటించే వారి బాధ స్వీయ అనుభవంలోకి వస్తుంది. మనస్సులో దైవభీతి జన్మించి సదాచర సంపన్నులుగా తయారయ్యే అవకాశం ఉంది. దీనివల్ల మనిషి ఎలాంటి దుష్కార్యానికి, అక్రమాలకు పాల్పడడు. దీంతో సమాజంలో శాంతి, సంతోషాలు నెలకొంటాయి.

**ఈ పండుగకు ఈదుల్ ఫితర్ అని పేరెందుకు వచ్చింది ? :**

ఈద్ అంటే పండుగ. ఫిత్ర అంటే దానం. దానధర్మాల పండుగ అని అర్ధం. రంజాన్ మాసమంతా రోజాలు పాటిస్తూ సద్ ఖా, ఫిత్రాల పేరుతో దాన ధర్మాలు చేస్తూ నెలంతా పవిత్రమైన జీవితం గడిపి, చివరిలో షవ్వాల్ మొదటి తేదీన తాము ఈ నెల్లాళ్ళూ అన్ని రకాల విధులు సక్రమంగా నెరవేర్చగలిగినందుకు, అలాంటి భాగ్యాన్ని కలిగించిన దైవానికి కృతజ్ఞతలర్పిస్తూ, శక్తిమేర పేద సాదలకు ధాన, ధర్మాలు చేస్తూ జరుపుకునే పండగ గనుక దీనికి ఈదుల్ ఫితర్ అని పేరు.

**ఫిత్రా అంటే ఏమిటి ? :**

ఫిత్రా అన్నది కేవలం రంజాన్ మాసంలోనే చెల్లించే ఒక నిర్ణీత ధానం. ఇది పేదసాదల జీవనభృతి. దీనివల్ల ఉపవాస కాలంలో తెలిసీ తెలియక జరిగిన చిన్నచిన్న దోషాలు పరిహరింపబడతాయి. పండగ నమాజ్ కంటే ముందు జన్మించిన శిశువుతో సహాకుటుంబ సభ్యులందరి తరుపున ఒక్కొక్కరికి పావు తక్కువ రెండు శేర్లు గోధుమలు, లేక దాని వెల ప్రకారం పేదలకు దానం ఇవ్వాలి. దీనివల్ల వారి పండుగ అవసరాలు కూడా తీరతాయి.

**ఖర్జూరంతోనే రోజా ఎందుకు విరమిస్తారు ? :**

ఖర్జూరంతో ఉపవాసాన్ని విరమించడం ప్రవక్త (సఅస) వారి సంప్రదాయం (సున్నత్). ఇందులో మానవారోగ్యానికి కావలసిన పోషక విలువలన్నీ సమపాళ్ళల్లో లభిస్తాయి. కాబట్టి ప్రవక్త వారి సంప్రదాయ పాలనలో ఖర్జూరానికి ప్రాముఖ్యతనిచ్చేవారు.

**రంజాన్ నెలలో హలీంను ఎక్కువగా ఎందుకు భుజిస్తారు ? :**

రంజాన్ మాసంలోనే హలీంను ఎక్కువగా సేవించడానికి ధార్మికపరంగా ఎలాంటి ప్రత్యేకత లేదు. కాకపోతే హలీమ్ పౌష్టికరమైన, బలవర్ధకమైన, రుచికరమైన ఆహారం. అధిక పోషక విలువలు కలిగిన కొన్ని ప్రత్యేక డ్రైఫ్రూట్స్, గోధుమ, పప్పులు, మాంసం కలిపి చేసే ప్రత్యేక వంటకం ఇది. కాబట్టి దీనిని తింటే ఉదయం నుంచి రాత్రి వరకు ఉపావాసం ఉన్న కారణంగా కలిగే బలహీనత దూరమవుతుంది. అందుకే రంజాన్ మాసంలో దీనిని ప్రత్యేకంగా తింటారు.

# తాండూరుకు 20వేల ఇందిరమ్మ ఇండ్లు...

- వచ్చే నాలుగేళ్లలో అందించడమే లక్ష్యం
- అర్హులైన ప్రతి పేదవాడికి మంజూరు
- నాలుగు దఫాలలో రూ. 5లక్షల నిధులు
- నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- చెన్ గేష్ పూర్ లబ్దిదారులకు అవగాహన
- ఎంపీడీఓ ఆఫీసులో మోడల్ ఇంటి నిర్మాణం పరిశీలన





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చ్ 01): తాండూరు నియోజక వర్గానికి 20వేల ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయని, వచ్చే నాలుగు ఏండ్లలో మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం తాండూరు మండలంలో పైలెట్ గ్రామ పంచాయతీగా ఎంపికైన చెన్ గేష్ పూర్ గ్రామ పంచాయతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో శనివారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, పార్టీ నేతలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... గత పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ ఇండ్లను అందించకలేపోయిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే ఎన్నో పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను అందిస్తుందని అన్నారు. తాండూరు నియోజకవర్గానికి వచ్చే నాలుగేళ్లలో 20 వేల ఇళ్లను సీఎం రేవంత్ రెడ్డి అందించబోతున్నారని అన్నారు. గ్రామాల్లో ఇళ్లులేని నిరు పేదలను ఇంటి వాళ్లను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్లు రాని వాళ్లు నిరాశ చెందొద్దని, ప్రతి పేదవాళ్లను వెతికి మరి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత తమపై ఉందన్నారు. పైలెట్ గ్రామంగా ఎంపికైన చెన్ గేష్ పూర్ గ్రామంలో అర్హులైన పేదలను ఎంపిక చేసి 144 ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎంపికైన లబ్ది దారులు ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించు కోవచ్చున్నారు. పునాదుల నుంచి బేస్ మెట్, స్లాబ్ వంటి పలు దశల నిర్మాణాలకు 4 దఫాలుగా ప్రభుత్వం రూ. 5లక్షలను మంజూరు చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ నుంచి ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న మహిళల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. పాత ఇళ్లకు నిధులు మంజూరు చేసే అవకాశమే లేదని. ఇందులో పైరవీలకు తావులేకుండా, పారదర్శంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఒక్క ఏడాదిలో ఎన్నో పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అక్కసు వెలగక్కుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు చెప్పే మాయమాటలను నమ్మొద్దన్నారు. పదేళ్లలో రుణమాఫీ, డబుల్ బెడ్ రూం అందించని పాలనను ప్రజలు తరిమికొట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా పాలనలో మోడల్ గా నిలుస్తుందని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప, యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి, చెన్గేష్పూర్ గ్రామ లబ్దిదారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కట్ట మైసమ్మ ఆలయంలో చోరీ



కట్టమైసమ్మ తల్లి దేవాలయం,
కట్టమైసమ్మ అమ్మవారు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 1) :**

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మ చెరువు కట్టమైసమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయ తాళాలు పగలగొట్టి గర్భగుడిలోకి చొరబడి అమ్మవారి మెడలో ఉన్న తులం బంగారం పుస్తెలతాడు, ముక్కుపుడక, అమ్మ వారి కాళ్లకున్న వెండి మెట్టెలు, ఆలయ వార్షికోత్సవానికి విరాళంగా వచ్చిన రూ. పది వేల నగదు, ఆహుజ ఆంప్లిఫ యిర్ను దుండగులు ఎత్తుకెళ్లినట్లు సమాచారం.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు 25 శాతం రాయితీ




*మొదటిపేజీ తరువాయి...* ఎన్ని పెండింగ్లో ఉన్నాయి? అనే వివరాలను సమీక్షించిన కలెక్టర్, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. రోజువారీ పురోగతిని మెసేజ్ ద్వారా పంపించడంతో పాటు పెండింగ్లో ఉన్న దరఖాస్తులకు కారణాలను వెల్లడించాలని సూచించారు. దరఖాస్తుదారులు ఆన్లైన్ ద్వారా లేదా వార్డు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్డెస్క్ల ద్వారా రుసుము చెల్లించేలా మార్గనిర్దేశం చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలుజిల్లా కలెక్టర్ గౌతం మరో కీలక అంశంగా వేసవి నీటి ఎద్దడి నివారణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అన్ని బోర్లను వెంటనే మరమ్మతు చేసి, అవసరమైన చోట వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, మున్సిపల్ కమిషనర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో అంగన్వాడి కేంద్రంలో కుళ్లిపోయిన గుడ్లు సరఫరా



*మొదటిపేజీ తరువాయి...* గర్భిణీలు గుడ్లను చూడగా గర్భిణీలు వాటిని పగలగొట్టి చూడగా వాటి నుండి దుర్వాసన,అవి కుళ్లిపోయి ఉండడం గమనించిన లబ్ధిదారులు వాటిని అంగన్వాడీ టీచర్ దృష్టికి తీసుకెళ్లగా గుడ్లు అక్కడి నుండి వస్తే నాకేం సంబంధం అని గ్రామస్తులకు సమాధానం ఇవ్వడం జరిగింది. ఒకవేళ కుళ్ళిపోయినా గుడ్లను గమనించకుండా గర్భిణీలు,మా పిల్లలు తింటే మా పిల్లలకు, కుటుంబ సభ్యులకు ఏమైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు అని గ్రామస్తులు ప్రశ్నిస్తే నాకేం సంబంధం లేదని అనడంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతూ...ఈ విషయం పై సంబంధిత అధికారులు స్పందించాలని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీలు నాణ్యమైన గుడ్లు సరఫరా చేయకపోవడం లోపమా లేక అధికారుల నిర్లక్ష్యమా,అంగన్వాడి కేంద్రాల్లో చాలా రోజులుగా నిల్వ ఉంచడం వలన అనే దాని పైన అధికారులు సందర్శించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. అదేవిధంగా ఇప్పటికైనా నాణ్యమైన గుడ్లను పంపిణీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నాసిరకమైన కుళ్ళిన గుడ్లు పంపిణీ,సరఫరా చేస్తున్న ఏజెన్సీ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో అభినందనీయం

▶▶ చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే

▶▶ తండ్రి అడుగుజాడలో తనయుడు రవీందర్‌రెడ్డి





కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 01) : ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో అభినందనీయం అని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని రాంచెంద్రపూర్ చౌరస్తాలో మాజీ వార్డు మెంబర్ బిఆర్ఎస్ యువనేత బోడంపాటి రవీందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రిబ్బెన కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం వేసవికాలం వచ్చిందంటే చాలు ఎక్కడ చల్లని నీరు ఉందని వేతకిమరి దాహం తీర్చుకుంటాం అని అన్నారు. సమాజసేవ మాదవసేవ అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలు ఈసేవలో పాలు పంచుకోవాలని కోరారు. ప్రజలందరు మానవత దృక్పథాన్ని కలిగి వుం డాలని తెలిపారు. నిరుపేద ప్రజలకు మంచి నీరు ఉచితంగా అందించాలని ఉద్దేశ్యంతో చలి వేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. భవిష్యత్తులో ప్రజల కోసం పాటుపడతామని పేర్కొన్నారు. ప్రజల దాహం తీర్చడం ఎంతో సంతోషకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మనోవికాసానికి సైన్స్ ఫెయిర్ దోహదం

**– టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 01) విద్యార్థుల మనోవికాసానికి సైన్స్ ఫెయిర్ లు ఎంతగానో దోహదపడతాయని టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని అరబిందో ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యార్థులు సొంతంగా తయారు చేసిన సృజనాత్మక ప్రాజెక్టు వర్క్ లను ఆయన పరిశీలించారు. అనంతరం వాటి పనితీరును, ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ తో విద్యార్థులలో సృజనాత్మకత, నైపుణ్యం పెరిగి కొత్త ఆవిష్కరణలు జరుగుతాయని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ తనను ఎంతో ఆకట్టుకుందని ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న టాస్క్ సీఓఓ ను పాఠశాల యాజమాన్యం సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ పాండు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి రాము, పాఠశాల కరస్పాండెంట్ సుధీర్ రెడ్డి, ట్రస్మా సభ్యులు అల్లాజీ, శ్రీరామ్, శివలింగం, మహమూద్, నిరంజన్, సుదర్శన్, శ్రీను, వెంకటేష్, సంజయ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబంలో విషాదం పరామర్శించిన ఎమ్మెల్యే

మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 1)ః మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడలో జరిగిన అగ్నిప్రమాదంలో చనిపోయిన కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబానికి 1లక్ష రూపాయలను ఆర్థిక సాయం అందజేసి దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మర్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటి చైర్మన్ వేణుగౌడ్, మాజీ చైర్మన్ వెంకటేశ్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు యాలల నరేష్, అశోక్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మన్ శ్రీరాములు, మాజీ కౌన్సిలర్‌లు లక్ష్మీ నారాయణ, వసంత్‌రావు చౌహన్, కో అప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ బాల్‌రెడ్డి బాల్‌రెడ్డి, లక్ష్మీ శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# 14వ డివిజన్‌లో ఆత్మీయ సమావేశం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 01):మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో 14వ డివిజన్ అమెరికన్ టౌన్ షిప్ కాలని, డ్రీమ్ లేక్ సీటీ కాలనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. కాలనీ వాళ్లు పలువురు మాట్లాడుతూ.. డ్రైనేజీ గాని మంచినీళ్ల పైపులు గాని మౌలిక వసతులు ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దారని కొని యా డారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్ర జగన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జెనిగే భారతమ్మ కొమ రయ్య యాదవ్, కాలని సభ్యులు సైదా సాబ్, సాయి నాథ్, విశాల్, హుస్సేన్ బాయ్, సయ్యద్ అబిడ్ అలి, ఇమామ్ పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు పదవ తరగతి తొలిమెట్టు



కందుకూరు, మేజర్‌న్యూస్(మార్చి 01):ఉన్నత చదువులకు పదవతగతి తొలిమెట్టులాంటిదని గౌతమ ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి రజినీకాంత్ అన్నారు. గౌతమ ఫౌండేషన్, అయిస్టర్ స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా శనివారం మండలంలోని ముచ్చర్ల పాఠశాలలో పదవ తరగతి కెరియర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజనికాంత్ మాట్లాడుతూ...పదవ తరగతి జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. పది అనంతరం ఎంచుకోబోయే కళాశాల గ్రూపులను విద్యార్థులు తమ ఇష్టమైన సబ్జెక్ట్‌ను ఎంచుకోవాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలప్పుడు ఒత్తిడి గురికాకుండా, ఇతరుల ప్రలోబాలకు లోనుకాకుండా పరీక్షలు రాయాలని పేర్కొన్నారు.సరైన నిర్ణయం తీసుకుని నచ్చిన విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్‌రెడ్డి, అయిస్టర్ సంస్థ ప్రతినిధి రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరులకు నివాళులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి1): మహేశ్వరం మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణలో అమరులైన మాదిగ అమరుల చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళ్ళించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్సి జిల్లా అధ్యక్షుడు బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాదిగ, ఇంచార్జీ బక్కని రవి మాదిగ,మండల అధ్యక్షుడు గణేష్, కృష్ణ, అర్జున్ ,రాజు, దశరథ,చంద్రశేఖర్ మాదిగ పాల్గొన్నారు.

## రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 1)ః దివంగత రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం దివంగత నేత రాజేందర్‌రెడ్డి 37వ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహాంకు మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, బీఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు అవినాష్‌రెడ్డిలు కలిసి రాజేందర్‌రెడ్డి విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దివంగత రాజేందర్‌రెడ్డి ఆశయ సాధన కోసం మరింత కృషి చేస్తామన్నారు. పేదల కోసం నిరంతరం తపించిన నేత రాజేందర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన పేరుమీద అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, యాదగిరి, ఆగిరెడ్డి, శ్రీనివాస్, రామేశ్వర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కృష్ణ, మాణిక్యరెడ్డి, రవీందర్, గోనె కరుణాకర్‌రెడ్డి, కృష్ణ, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డు నిర్మాణం..!

● నిర్మాణ పనులను నిలిపివేసిన ఆర్ఐ నరేష్



ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు వేసేందుకు చదును చేసిన దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 01)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రెపల్లి సర్వే నెంః 164లో గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతుందని తెలుస్తుంది. ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణ పనులు గత కొన్ని రోజుల నుండి జరుగుతుంది. ఓ ఫాం ల్యాండ్‌కు వెళ్లడానికి విశాలమైన రోడ్డు ఏర్పాటుకు నిర్వహకులు యథేచ్ఛగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి 40 ఫీట్ల రోడ్డు వేయుటకు భూమిని చదును చేశారు. అయితే సర్వే నెః 164లో కొత్రెపల్లి నుండి మద్దుల గడ్డ తాండా వరకు నక్ష బాట ఉంది. తాండాకు వెళ్లే నక్ష బాట నుండి ఒక భారీ ఫాం ల్యాండ్ వరకు ప్రభుత్వ భూమిలో నుండి సుమారు అర కిలోమీటర్ మేరా రోడ్డు వేసేందుకు గత కొన్ని రోజుల నుండి భూమిని చదును చేస్తున్నారు. ఈ ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉన్న కొందరి రైతులకు గుంటకు 50 వేల చొప్పున ఒప్పందం చేసుకొని పనులు సాగించినట్లు తెలుస్తుంది. కాగా కొందరు కొత్రెపల్లి గ్రామస్తులు ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు వేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు.

**ప్రభుత్వ భూమిని ఎలా కబ్జా చేస్తారుః శ్రీనివాస్ (కొత్రెపల్లి గ్రామస్తుడు)**



కొందరు వ్యక్తులు ధర్జాగా ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు వేస్తున్నారు. భూమిని కబ్జా చేసి 40 ఫీట్‌ల రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. సర్వే నెంః 164లో నేను కొంత భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. తన భూమిలో కూడా కబ్జాకు గురయ్యింది. ఈ విషయమై ప్రభుత్వ భూమిని కబ్జా చేసే వ్యక్తులపై రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాను.

**రోడ్డు పనులను నిలిపివేశాము ః ఎంఆర్ఓ లక్ష్మినారాయణ**

కొత్రెపల్లి సర్వే నెంః 164 ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డు వేస్తున్నారని తమ దృష్టికి వచ్చింది. వెంటనే ఆ పనులను నిలిపివేయాలని ఆర్ఐ నరేష్‌ని ఆదేశించడం జరిగింది. ఆయన రెండు రోజుల క్రితం రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేయడం జరిగింది. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు పేద ప్రజలకు వరం లాంటివి

● ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



చెక్‌ల పంపిణీలొ మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 01)ః సీఎం రిలీఫ్ పండ్ నిధులు పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది అని, అందుకు గాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు సీఎం రిలీఫ్ పండ్ చెక్‌లను లబ్ది దారులకు ఇచ్చారు. తాండూరు టౌన్‌తో పాటు నియోజకవర్గం లోని తాండూరు, పెద్దేముల్, యాలల, బషీరాబాద్ మండలాలకు చెందిన 77మంది లబ్ధిదారులకు చెక్‌లు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నారు అని అన్నారు. ఎన్ని నిదులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వివిధ చోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలల్లో పాల్గొన్నారు పట్టణంలోని పాండురంగ స్వామి 30వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే విశ్వ వేద పాఠశాలలొ నిర్వహించిన సైన్స్ పెర్ కార్యక్రమంలొ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలల్లో నేతలు ధార సింగ్, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి, నర్సిములు అజయ్ ప్రసాద్, నారాయణ రెడ్డి, భీమయ్య. తదితరులు ఉన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడిగా డాక్టర్ కే.అశోక్ కుమార్...

● వైద్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తా.. ● ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు కె.అశోక్ కుమార్



నూతన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు కె.అశోక్ కుమార్.

మేడిపల్లి,మేజర్ న్యూస్ (మార్చ్ 01)ఃవైద్యో నారాయణ హరి అని పెద్దలు చెప్పినట్లు ఎంతోమంది పేద మధ్య తరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ అశేష ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ జనరల్ కేర్,క్రిటికల్ కేర్ వైద్యులు,అపెక్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె అశోక్ కుమార్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్వీఎం హోటల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ సహకారంతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ శ్రీధర్ కస్తూరి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి,ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి అశోక్,రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి దయాల్ సింగ్, ఐఎంఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీనివాస్ పాల్గొని ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడిగా డాక్టర్ కే అశోక్ కుమార్, సెక్రటరీగా డాక్టర్ వి శ్రీనివాస్,ట్రెజరర్ డాక్టర్ బి సౌజన్య రెడ్డి,ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్ సి రెడ్డి, డాక్టర్ ఎంవి ప్రసాద్,జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రమేష్,డాక్టర్ వి కార్తీక్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డాక్టర్ బి వెంకట్రావు,డాక్టర్ కే వెంకట్ నాగేందర్ రెడ్డి, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ పి అశోక్ కుమార్,డాక్టర్ జె మణి రెడ్డి,డాక్టర్ బి వెంక టేశ్వర్లు, మహిళా రిప్రెసెంటివ్స్‌గా డాక్టర్ మాధవి,డాక్టర్ డి ఆశాకుమారి, డాక్టర్ వైశాలి,డాక్టర్ నస్రీన్ ఫాతిమా ఎన్నిక కాబడి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు డాక్టర్ కే అశోక్ కుమార్ మాట్లాడుతూ......



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు కె.అశోక్ కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

ప్రజల చేత దేవుడితో పోలుస్తూ అపార గౌరవా న్ని అందుకుంటున్న డాక్టర్లు నేడు తమ వృత్తిలో అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటున్నారని, అనునిత్యం ఒకవైపు ప్రజల ప్రాణాలను రక్షిస్తూ.. మరోవైపు అనేక సమస్యలతో వైద్యులు ఇబ్బందులు ఎదుర్కొనే వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అండగా ఉంటుందని వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని, మానవసేవే మాధవ సేవ'గా ప్రతి ఒక్కరూ సేవా భావంతో పనిచేయాలని డా కే.అశోక్ కుమార్ అన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి

● ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఈఓ



యాలాల మేజర్ న్యూస్: (మార్చ్ 01) మండలంలో విద్యాభివృద్ధికి, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎంఈఓ రమేష్ కు సూచించారు,ఇటీవల మండల విద్యాధికా రిగా బాధ్యతలు చేపట్టిన రమేష్ శనివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా పిఆర్టియు నాయకుల ద్వారా కలిసిన అనంతరం సాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు అధ్యక్షులు సి కృష్ణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాములు పిఆర్టియు రాష్ట్ర నాయకులు మొగులయ్య, లక్ష్మయ్య, నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

# అమరులకు ఘన నివాళి



చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 01)ః చౌడాపూర్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగులయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులు మాదిగ రిజర్వేషన్ కోసం అమరులైన వ్యక్తులకు ఘనంగా ఘన నివాళి అమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి కుమార్,కొత్తపల్లి చెన్నయ్య, మాసయ్య, ప్రభు, శివకుమార్, మహేష్ కుమార్, బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు పక్కగా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



సమీక్షా సమావేశంలో పాల్గొన్నఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 01)ః

పవిత్రమైన రంజాన్ పండుగకు పక్కగా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలి అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు వివిధ శాఖ ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించాలి అని అధికారులను ఆదేశించారు మసీదులు, ఈ దు గల, దగ్గర పరిశుభ్రత పెట్టాలి అని అన్నారు. శాంతి భద్రతలను అదుపులో పెట్టుకోవాలి అని పోలీస్ లను కోరారు విద్యుత్, తాగు నీరు, పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ ముస్లిం మత పెద్దలతో పాటు నేతలు రవి గౌడ్. ధార సింగ్, సురేందర్ రెడ్డి. పోలీస్ అధికారులు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను కలిసిన కామేష్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 01): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి ఎం ఎం సి కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను మాజీ మంత్రి తలసాని యాదవ్ వారి వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన మీర్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షునితోపాటు పలువురు నాయకులు. షేర్ రామణ్, అవినాష్ శివ తదితరులు ఉన్నారు.

## శంకర్పల్లిలో ఘనంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కార్తిక్ రెడ్డి జన్మదిన వేడుకలు



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 1) టిఆర్ఎస్ పార్టీ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్, రాష్ట్ర నాయకులు పి కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శంకర్పల్లి మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇంద్రారెడ్డి చౌరస్తాలో మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో గానో కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి శాసనసభలో అడుగుపెడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారాయణ, పిఏసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, బాలకృష్ణ, ఫరీద్, ఇంద్రసేనారెడ్డి, లింగం, రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## షాబాద్ మండల అభివృద్ధికి ఎన్ని నిధులైన అందిస్తాం - ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 01 ) :షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిలుగా శాసనసభ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన నిధులను అందిస్తుందని, షాబాద్ ముఖచిత్రాన్ని ప్రపంచ పటంలో ఉండే విధంగా ఇక్కడ పరిశ్రమలను స్థాపించామని తెలిపారు.షాబాద్ మండల అభివృద్ధి కోసం ఎన్ని నిధులను అయినా అందిస్తామని తెలిపారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం యొక్క నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంటారెడ్డి, రామ్ రెడ్డి, సతీష్, నాయకులు తమ్మలి రవీందర్, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ నూతన అధ్యక్షులు చేవెళ్ల వెంకటయ్య, రాణి,మాధవరెడ్డి, సత్యనారాయణ, సునీత, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు డాక్టర్ పామెన నరసింహులు, మంగలి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి జన్మదిన వేడుకలు





మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 1): బిఆర్ఎస్ పార్టీ యూత్ లీడర్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం రాజేంద్రనగర్‌లోని పెద్ద మంగళారంలో గల హాట్ స్పాట్ క్రికెట్ గ్రౌండ్‌లో సామూహికంగా బిఆర్ఎస్ మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు. అనంతరం శాద్‌నగర్‌లోని రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిభిరం వద్ద కార్యకర్తలు రక్తదానం చేసి నాయకులు కార్తీక్‌రెడ్డి చే కేక్ కట్‌చేయించి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కార్తీక్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, ఏర్పుల శ్రీకాంత్, ఉపేందర్‌రెడ్డి, సంఘం శ్రీకాంత్, రామ్ సుబ్బారెడ్డి, బుద్దొలు బాబు, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, సుమనళిని, భానుచందర్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, రేఖ, శ్రీనివాస చారి, బాలాజీ, భాస్కర్ గౌడ్, రమణమూర్తి, కేశవరెడ్డి, ప్రవీణ్, బిట్లుగు రాజు, తిరుపతి, హుసేన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 10) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 5వ తేదీన రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో మరియు మార్చి 6, 7 తేదీలలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దోమలగూడలోని ప్రభుత్వం కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గ్రౌండ్‌లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహిళా చైర్ పర్సన్ శ్రీమతి రేవతి తెలియజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల వాల్ పోస్టర్‌ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం నాడు కలెక్టరే ట్‌లో అవిష్కరించారు. మార్చి 5, 6 , 7వ తేదీలలో జరిగే మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనే మహిళా ఉద్యోగినిలకు స్పెషల్ పర్మిషన్ ఇప్పించాలని కలెక్టర్ ను కోరడమైనది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను రంగారెడ్డి జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లాలోని మహిళా ఉద్యోగిలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ సెక్రటరీ గంప శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహిళా కన్వీనర్స్ అలివేలు, అనిత, మహేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారని రంగారెడ్డి జిల్లా టీజీవో అధ్యక్షులు, డాక్టర్ కే.రామారావు, సెక్రటరీ శ్రీనివాస్ కుమార్ నోరి తెలియజేశారు.

## హాజిపల్లి అంబలి కేంద్రం ప్రారంభం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 01): మండల పరిధిలోని హాజిపల్లి గ్రామంలో ఈ ఏడాది మొదటి అంబలి కేంద్రం ప్రారంభమయ్యింది. ఇప్పటికే ఎండలు తీవ్ర రూపం దాల్చుతుండటంతో గ్రామస్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామానికి చెందిన ఇస్నాతి గంగాధర్ శనివారం గ్రామంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలో అంబలి కేంద్రం ప్రారంభం పట్ల గ్రామస్థులు గంగాధర్‌ను అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణ




కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 01): ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు తెలంగాణ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఎంఎస్‌పీ అధ్యక్షుడు రావుగల్ల బాబు ఆదేశాల మేరకు శనివారం కందుకూరు మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ అధ్యక్షులు, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు గానుగుపేట జంగయ్య ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు నివాళ్లర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు 30 సంవత్సరాల ఉద్యమంలో ఎస్సీల వర్గీకరణ సాధించారని గుర్తు చేశారు.ఎస్సీలలో ఉన్న 59 ఉపకులాలను జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు, మాజీ ఎంపీటీసీ కొమ్మగళ్ల జంగయ్య, గణేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండవగా రథోత్సవం దోపోత్సవం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి1): మహాశివరాత్రి సందర్భంగా శ్రీశివగంగా రాజరాజేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం ,దోపోత్సవం కన్నుల పండవగా జరిగాయి. శనివారం మండల కేంద్రంలో శివగంగ ఆలయంలో అంగరంగవైభవంగా జరిగాయి. ఉత్సవమూర్తులను అందంగా అలంకారిచివేద పండితుల మంత్రోచ్చరణల మధ్య గుడి చుట్టూచావ ఊరేగించారు.అనంతరం ఆలయం ముందు రథంపై ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి హరహర మహాదేవ శంబో శంకర అంటూగుడి చుట్టూ ప్రధాన రహదారి పై రథోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రయంలో ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కూన యాదయ్య, పోతర్ల సుదర్శన్ యాదవ్, మునగాపాటీ నవీన్, సుధీర్‌గౌడ్,,ఈశ్వర్, కుమార్, బాలయ్య, నర్సింహారావు,ప్రభాకర్, లయ డైరెక్టర్లు ఎం రాకేష్, ఓగ్గు శంకర్,జి నరేష్,పోతర్ల తిరుపతయ్య యాదవ్,ఎ సాయిలు,కె శ్రీశైలం,సువర్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 1): చేవెళ్ల భగత్‌సింగ్ కాలనీలో సీసీ రోడ్డు కోసం రూ.10లక్షలు మంజూరు చేసినందుకు చేవెళ్ల మాజీ వార్డు సభ్యులు బ్యాగరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యాదయ్యను కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీలో మరిన్ని సమస్యలు ఉన్నాయని, నిధులు మంజూరు చేయగలరని విన్నవించుకున్నారు. అదేవిధంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధికి త్వరలో పెద్ద ఎత్తున్న నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మంగలి యాదగిరి, గుండాల రాములు, యూత్ ప్రెసిడెంట్ సాయి, పాండు, మల్లేష్, కృష్ణ పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే
# నేడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కళ సాకారం...

- మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి
- ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ
- ఎం ఎస్ పి - జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాదిగ
- మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరుల చిత్రపటానికి నివాళి



మాదిగ అమరులకు నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(మార్చి 01):అమరుల త్యాగ ఫలితమే నేడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కళ సాకారం అయ్యిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ,ఎం ఎస్ పి - జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాదిగలు అన్నారు.మార్చి 1న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం అమరులైన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా సందర్భంగా పెద్దేముల్ మండల కేంద్రంలోని డా. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాదిగ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ మరియు 57ఉపకులాలకు విద్యార్థులకు విద్య,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ,సంక్షేమ పథకాలలో జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో సమాన అవకాశాలు రావాలని 1994 నుంచి గత 30సంవత్సరాలుగా జరుగుతున్న ఉద్యమంలో మొదటి సారి 1999లో ఎస్సీ వర్గీకరణ జరిగి మాదిగలకు దాదాపు 22000 ఉద్యోగాలు రావడానికి అమరవీరుల అత్యగం ముఖ్య పాత్ర పోషించి తమ ప్రాణాలు పణంగా పెట్టిన వాళ్ళ కృషి వెలకట్టలేనిదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే వర్గీకరణ కోసం మాదిగలు గాంధీ భవన్ ఎదుట బలిదానం చేసుకొన్నారని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఏతా బద్దంగా జరిగితేనే మాదిగ అమరులకు ఘన నివాళి అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ఆవిదంగా ముందుకు పోవాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరం ఆగస్ట్ 1న దేశ అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ పై సానుకూల తీర్పు రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై కమిషన్ నియమించి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన దాదాపు 33లక్షల జనాభా కలిగిన మాదిగలకు 9% రిజర్వేషన్ కేటాయించడం అన్యాయం అన్నారు.వెంటనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు 11% రిజర్వేషన్ను కేటాయించాలని డిమ్యాండ్ చేశారు. అల్లాగే మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలి, అన్నారు లక్ష డప్పులు వెల గొంతుల మాదిగల సాంస్కృతిక ప్రదర్శన వుంటుందని మాదిగలు అందుకు సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరిసుదన్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ మాదిగ, మైనారిటీ స్టేట్ కన్వీనర్ ఎండీ రియాజ్, దాసరి నర్సింలు, మండల నాయకులు రవీందర్ మాదిగ,ప్రేమ్ కుమార్, రాజు మాదిగ, నవీన్, దేవప్ప మాదిగ, అంజిలప్ప మాదిగ, జైపాల్ మాదిగ, జయప్ప మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ బడ్జెట్‌పై మూడుచింతల పల్లి రైతు వేదికలో చర్చ

- పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఎల్.డి.ఎం శివప్రసాద్






షామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 01): మేడ్చల్ జిల్లా మూడుచింతల పల్లి రైతు వేదికలో కేంద్ర బడ్జెట్ 2025-26 అమలు, వ్యవసాయ వృద్ధి - ఉత్పాదకతపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ మేనేజర్ సి. శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారిని చంద్రకళ, జిల్లా పశుసంవర్ధక అధికారి డా: సుధాకర్, జిల్లా అటవీ అధికారి జానకి రాములు, ఎంసీ పల్లిలోని వ్యవసాయ అధికారులు, వెటర్నరీ వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇందులో, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**రైతులకు కొత్త రుణ అవకాశాలు:**

రూ.3 లక్షల నుండి రూ.5 లక్షల వరకు ఈ బడ్జెట్‌లో రైతులకు సరసమైన సులభమైన రుణాలను అందించడానికి, సవరించిన వడ్డీ రాయితీ పథకం కింద రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచారు. ఈ చర్య చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక ఒత్తిడిని తగ్గించడంతో పాటు, పంట ఉత్పత్తి, ఉద్యానవనం, పశుసంవర్ధనం, మత్స్య సంపద అభివృద్ధికి సహాయపడనుంది.

**వ్యవసాయ రంగంపై కేంద్ర బడ్జెట్ ప్రత్యేక దృష్టి:**

కేంద్ర బడ్జెట్ 2025-26 వ్యవసాయ రంగాన్ని భారతదేశ ఆర్థిక పురోగతిని నడిపించే ప్రధాన రంగంగా కేంద్రం గుర్తించింది. ఈ క్రమంలో, వ్యవసాయం అండ్ గ్రామీణ శ్రేయస్సుపై బడ్జెట్ అనంతర వెబినార్ మార్చి 1, 2025న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి ప్రారంభ ప్రసంగం చేసి, వ్యవసాయ అండ్ రైతు సంక్షేమ శాఖ, భారతీయ రిజర్వ్ బ్యాంకు, నాబార్డ్, షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీలు , కృషి వికాస్ కేంద్రాలు రైతులు పాల్గొన్నారు.

**కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా తక్కువ వడ్డీ రుణాలు:**

ఆర్థిక సర్వే 2024 ప్రకారం, 2024 మార్చి 31నాటికి రూ. 7.75 కోట్ల కిసాన్ క్రెడిట్ కార్డ్ ఖాతాలు ఉన్నాయి. కేసీసీ- సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా రైతులకు 4 శాతం వడ్డీ రేటుతో రుణాలను అందిస్తున్నారు.అంతేకాకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూచీకత్తు లేని కేసీసీ రుణ పరిమితిని రూ.1.6 లక్షల నుండి రూ.2 లక్షలకు పెంచారు.

**సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా వ్యవసాయ రుణాల పెంపు:**

గత పది సంవత్సరాల్లో, సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా రైతులకు రూ.1.44 లక్షల కోట్లు అందించారు. ఇందులో,2023-24లో రూ.9.81 లక్షల కోట్ల వ్యవసాయ రుణాన్ని 2029-30 నాటికి రూ.20 లక్షల కోట్లకు పెంచే లక్ష్యాన్ని ప్రభుత్వం పెట్టుకుంది.

**వ్యవసాయ రుణ వ్యవస్థ మరింత సమర్థవంతం:**

ప్రధాన మంత్రి అభిప్రాయం రైతులకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించి, గ్రామీణ రుణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని ప్రధాన మంత్రి మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ పథకాలు దేశవ్యాప్తంగా అమలులోకి వస్తుండడంతో, వ్యవసాయ రుణ వ్యవస్థను పునర్నిర్వచించే శక్తి వీటికి ఉందని అభిప్రాయపడ్డారు.అలాగే, సకాలంలో రైతులకు రుణం చేరేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



యాలాల మేజర్ న్యూస్ (మార్చి 01): మండలం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వివిధ వ్యక్తులు ఆసుపత్రులలో అనారోగ్యంతో బాధపడుతున్న గిర్జాపూర్ గ్రామానికి చెందిన బజారప్పకు చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శనివారం మంజూరైన రూ.30,000 చెక్కును ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం, ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందన్నారు.కార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ నర్సిరెడ్డి, హన్మంత్ రెడ్డి,లక్ష్మయ్య ముదిరాజ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ సంఘం
# నూతన నియోజకవర్గ కమిటీ ఎన్నిక



సి.శ్రీనివాసులు, అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు

కొడంగల్, మార్చి 1 (మేజర్ న్యూస్): అంబేద్కర్ సంఘం కొడంగల్ నియోజక వర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షుడు సి.శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో కమిటీ లేకపోవడంతో గత నెల 25న అన్నీ మండలాల సీనియర్ నాయకుల సమక్షంలో కమిటీని ఎన్నుకు న్నట్లు తెలిపారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలు నూతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, చందు, ప్రధాన కార్యదర్శి ఎల్.బాలు, కార్యదర్శి రాములు, క్రిష్ణ, కోశాధికారి సురేష్‌బాబు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి జాతర



పల్లకీ సేవ నిర్వహిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్థులు

కొడంగల్, మార్చి 1 (మేజర్ న్యూస్): కొడంగల్ మండలంలోని సంగాయిపల్లి శివారులో స్వయం భూగా వెలిసిన శ్రీ అభయాంజనేయస్వామి జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, సింధూర లేపం, పుష్పార్చన అలంకరణ, నైవేద్యం, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రీ పొద్దుటూరి ఎల్లారెడ్డి ధార్మిక ప్రవచనాలు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి శిష్య బృందంతో హనుమాన్ చాలీసా, విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. జాతర ఉత్సవాలకు సంగాయిపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం ఆలయంలో పెరుగు బసంతం, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా ఎంఐఎం
# 67వ ఆవిర్భావ దినోత్సవం



ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న ఎస్‌బీ.గుల్షన్

కొడంగల్, మార్చి 1 (మేజర్‌న్యూస్): ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌బీ.గుల్షన్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని పేర్కొన్నారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన అండగా ఉంటూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ రుమాన్, సయ్యద్ ముస్తఫా, షేక్ అజహర్, ఎండీ.అబీద్, సుల్తాన్ సైఫన్, నిసారుల్లాబేగ్, ఎండీ.షానవాజ్ హుసేన్, షేక్ అహ్మద్, ఎండీ.ఆమేర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డి జన్మదిన వేడుకలు

● వేమారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 01): తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ జిల్లామోమిన్ పెట్ మండలజిల్లా కాంగ్రెస్ నాయకుడు వేమారెడ్డి జన్మదిన వేడుకలు మినిస్టర్ క్వార్టర్స్ లోని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేమారెడ్డికి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పెట నాయకులు మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, పడేలా బాబు, సంతోష్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో సహ తదితరులు పాల్గొని వేమారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సదరం కార్డు కోసం యుడిఐడి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

● వీసీ ద్వారా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ● కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ సుధీర్, అధికారులు



వీసీ ద్వారా మాట్లాడుతున్న సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి 01): ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం) కార్డు కొరకు యుడిఐడి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, డిఆర్డిఓ, డిడబ్ల్యుఓ, డిసిహెచ్ఎస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌లతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ... సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్, స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ మరియు స్లాట్లు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను మార్చి, 2025 మాసం నుండి అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజాబ్లిటీ ఐడి) కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు



కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ సుధీర్, అధికారులు.

చేరవేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలని సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు.

పీఎం కుసుం ప్రాజెక్ట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామీణ మహిళా సంఘాలను ప్రోత్సహించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారి నుండి దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. కలెక్టరేట్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి ఉమా హారతి, డిఆర్ డిఓ శ్రీనివాస్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ రామచంద్రయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వరకట్నం కోసం కట్టుకున్న భార్యను హత్య చేసిన ప్రభుదుడైన భర్త...

● గతంలో ఒక హత్య కేసులో నిందితునిగా ఉన్న వ్యక్తి
● నింధితునిపై హత్య కేసు తోపాటు వరకట్నం కేసు నమోదు
● పోలీసుల అదుపులో నిందితుడు....?



తాండూరు,మేజర్‌న్యూస్ (మార్చి 01): వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన పసుల ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి వరకట్నం కోసం కట్టుకున్న భార్యను దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి ప్రాంతంలో జరిగింది. హన్మాపూర్ కు చెందిన పసుల ప్రవీణ్ కుమార్ కు కర్ణాటక రాష్ట్రం లోని గుల్బర్గా జిల్లా బూరుగుపల్లి గ్రామానికి చెందిన కల్పనను తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహం చేశారు. వారికి ఇప్పుడు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ప్రవిత (8),లవ్య (6),మరో కూతురు మూడు సంవత్సరాలు ఉన్నది. భార్య భర్తల మధ్య తరచుగా



మృతురాలు కల్పన(ఫైల్ పోటో)

గొడవలు జరుగుతూ ఉండేవి. ఇందులో భాగంగానే మొన్న రాత్రి గొడవ పడి భార్య కల్పనను తీవ్రంగా కొట్టి సిసి రోడ్డుపై తోసివేయడం తో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. చుట్టుపక్కల వారు తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం నగరానికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. తిరిగి శవాన్ని తండూరు ఆసుపత్రికి తరలించారు. తన కూతురు మృతి చెందిన విషయం తెలుసుకున్న కల్పన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమ కూతురిని వరకట్నం కోసం ప్రవీణ్ కుమార్ తరచుగా వేధించేవాడని,పెళ్లి సమయంలో ఒక లక్ష యాభై వేల రూపాయలు కట్నం ఇవ్వడం జరిగిందని మరింత అదనపు కట్నం తేకపోతే చంపేస్తానని కల్పనను బెదిరించేవాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ అనే నిందితుడు గతంలో పెద్దేముల్ మాజీ ఎంపీపీ భర్త వీరప్ప ను హత్య చేసిన కేసులో మూడవ నిందితుడు. ప్రవీణ్ అనే నిందితుడు జులై గా తిరుగుతూ పలువురిని బెదిరించేవాడని ఆ గ్రామస్తులు చెప్పారు. ఈ విషయమై తండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డిని సంప్రదించగా నిందితుడు ప్రవీణ్ కుమార్ పై హత్య నేరం కేసుతో పాటు వరకట్నం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితున్ని త్వరలో పట్టుకుంటామని ఆయన వెల్లడించారు.

# ఇంటి పన్ను చెల్లించండి.... అభివృద్ధికి సహకరించండి

● మొండి బకాయి దారులకు రెడ్ నోటీసులు
● లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రత్యేక కార్యాచరణ
: మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 01):జల్ పల్లి అభివృద్ధికి నిధులు సమకూరాలంటే, మున్సిపల్ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ కోరారు. సకాలంలో పన్నులు చెల్లిస్తే వడ్డీ భారం నుండి బయటపడతారని చెల్లింపుదారులకు సూచించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా ఇంటి పన్ను బకాయిలు ఉన్నవారు తక్షణమే ఇంటి పన్ను చెల్లించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఇంటి పన్ను చెల్లించాలని, ప్రజలు చెల్లిస్తున్న ప్రతి రూపాయిని మున్సిపల్ అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామన్నారు. తమ తమ వార్డులలో అందుబాటులో ఉన్న సంబందింత బిల్ కలెక్టర్ లేదా వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయంలో పన్నులు చెల్లించాలని బకాయి దారులకు సూచించారు. మొండి బకాయి దారులకు రెడ్ నోటీస్‌లు అందిస్తామని, స్పందించని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోండి

● మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 01) ఎల్ ఆర్ ఎస్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కోరారు. గతంలో వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్ ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు అర్హులని ఆయన చెప్పారు. అనధికారిక లేఅవుట్‌లలోని ప్లాట్ల ను రెగ్యులైజర్ చేసుకునేందుకు ప్రభుత్వం మార్చి 31 వరకు అవకాశం కల్పించిందని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం ప్రభుత్వం రాయితీ కల్పించిందని అవకాశాన్ని మున్సిపాలిటీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి

● మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 1)మాజీమంత్రి కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. శనివారం రోజున నగరంలోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో సుమారు 500 మందితో బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమంలో పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో కాంగ్రెస్కు దీటుగా ప్రజల గొంతుకను వినిపించే ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని, అందుకే టిఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు నాయక్, ఫరీద్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో ఘనంగా అన్నదానం

- జీనియా హాస్పిటల్ ఎం.డి. కీ. శే. మన్నే సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సేవా కార్యక్రమం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 01)ః మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలోని శ్రీ విష్ణు శివాలయంలో శనివారం భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అన్నదానం ఘనంగా నిర్వహించారు. పారిశ్రామికవేత్త, జీనియా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కీ. శే. మన్నే సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థంగా, వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

**అన్నదానం పుణ్యకార్యం – మన్నే నాగ ఫణీంద్ర**

ఈ సందర్భంగా జీనియా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వారసుడు మన్నే నాగ ఫణింద్ర మాట్లాడుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ద్వారా అపారమైన పుణ్యం లభిస్తుందని అన్నారు. మన్నే సుబ్రహ్మణ్యం గారి సేవలను గుర్తిస్తూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. దైవ దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల ఆకలి తీర్చడం ఎంతో పుణ్యఫలదాయకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకొని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇలాంటి దైవ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం తమ కుటుంబానికి లభించడం ఆనందంగా ఉందన్నారు.

**అన్నదానం కార్యక్రమాన్ని అభినందించిన భక్తులు**

ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయ కమిటీ భక్తిశ్రద్ధలను ప్రశంసించారు. భక్తులు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు తరుచుగా జరగాలని, ఆలయ అభివృద్ధికి మరింత మంది సహకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, భరత్ రెడ్డి, గ్రామస్థులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అన్నదానం మహత్తును ప్రతిపాదిస్తూ, భక్తులు సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

- మార్చి 3న జాబ్ మేళా
- జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి యం.రాధిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 01)ః నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. రాధిక తెలిపారు. మార్చి 3, సోమవారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మేడ్చల్ గవర్నమెంట్ ఐటీఐ కాలేజీలో (ప్లాట్ నెం: 12-188, మేడ్చల్ సెషన్ కోర్ట్ పక్కన) ఈ మేళా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సహా పలు ప్రముఖ ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటున్నాయి. అసెంబ్లింగ్ ఆపరేటర్, అసెంబ్లింగ్ టెక్నీషియన్ తదితర ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగనుంది. పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా లేదా ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించు



కోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు రూ. 13,927 ప్రాథమిక వేతనం, అదనంగా ఇపిఎఫ్ ' ఈఎస్సీ రూ. 1,775 చెల్లించబడుతుంది. హాస్టల్ అలవెన్స్ రూ. 2,000 కలిపి, నాన్-లోకల్ అభ్యర్థులకు మొత్తం రూ. 15,652 వేతనంగా అందించనున్నారు. జాబ్ మేళాలో పాల్గొనదలచిన అభ్యర్థులు ముందుగా తెలంగాణ ఉపాధి వెబ్‌సైట్ (www.telangana.employment. gov.in లో జాబ్ సీకర్ విభాగంలో నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 7386809422, 9866465024 నెంబర్లను సంప్రదించవచ్చు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను పొందాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. రాధిక సూచించారు.

## మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



నివాళ్లు అర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (మార్చి 01)ః నవాబుపేట్ మండల కేంద్రంలో శనివారం మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు రవికుమార్ మాదిగ మాట్లాడుతూ... మాదిగ జాతి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమం కోసం పోరాడిన మాదిగ అమరవీరులకు జ్ఞాపకార్థకంగా శనివారం ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఆనాడు అమరులు చేసిన ప్రాణ త్యాగం నేడు వృధా కాకుండా మాదిగ జాతిని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ కొరకు 30 సంవత్సరాల నుంచి పోరాటం సాగిస్తూనే ఏబిసిడి వర్గీకరణలో ఉన్న ప్రతి వర్గానికి చందవలసిన లబ్ధి చేకూరే విధంగా పోరాటం సాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ మాదిగ, ఉపాధ్యక్షులు ప్రకాష్ మాదిగ, నవాబుపేట్ మండల ఇన్చార్జ్ చిట్టిగిద్ద కృష్ణయ్య మాదిగ, సీనియర్ నాయకులు రామచంద్రయ్య మాదిగ, చంద్రం మాదిగ, జాన్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, రమేష్ మాదిగ, సంతోష్ మాదిగ, హరీశ్వర్ మాదిగ, రమేష్ మాదిగ, శ్రీను మాదిగ, నర్సింలు మాదిగ, కిష్టయ్య మాదిగ, యాదగిరి మాదిగ, శ్రీకాంత్ మాదిగ, పరమేష్ మాదిగ,వెంకటేష్, రామకృష్ణ, చెంద్రయ్య, సంతోష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్కతల గ్రామంలో అంగరంగ వైభవంగా నాభిశిలా ప్రతిష్టాపన కార్యక్రమం




మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 01)ః మోమిన్ పేట మండలంలోని ఎన్కతల గ్రామంలో అంగరంగ వైభవంగా నాభి శిలా ప్రతిష్టాపన మహోత్సవము ఘనంగా నిర్వహించారు. మార్చి 1న శాంతి పాఠం ఆవాహిక దేవత పూజ హోమం మూల మంత్ర హోమం సహస్ర లింగార్చన ప్రదోష పూజ ఫల పుష్ప షాయాదివాసం తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్చి 2న శాంతి పాఠం అవాహిత దేవత పూజ అది వసంగ హోమాలు యంత్ర ప్రతిష్ట నాభి శిల ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట బలి హరణ హోమం మూల మంత్ర హోమం సహస్ర లింగార్చన శ్రీ శ్రీ శ్రీ మహానంద సరస్వతి స్వామి వారి కరములచే నాభి ఫీల యంత్ర ప్రతిష్ట జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. గత మూడు రోజులుగా నిత్యాన్నదానం రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు పురోహితులు గ్రామస్తులు అందరి సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## కోటపల్లిలో మార్కండేయ వార్షికోత్సవ వేడుకలు

- వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



మార్కండేయ వార్షికోత్సవ దేవాలయ వేడుకల్లో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

కోటపల్లి,మేజర్‌న్యూస్(మార్చి 01):కోటపల్లి మండల కేంద్రంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో రెండు రోజులపాటు జరిగే వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై మార్కండేయ స్వామికి పూజలు నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించి, అఖండ దీపారాధన మహాగణపతి పూజ నిర్వహించారు. ఆదివారం రోజున యంత్ర ప్రతిష్టాపన, పూర్ణాహుతి, మంగళహారతి అనంతరం అన్న ప్రసాద వితరణ ఉంటుందని సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, కొత్తపల్లి మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు బందయ్య, మాజీ సర్పంచులు జ్ఞానేశ్వర్, శివానందం, మాజీ ఉపసర్పంచ్ జంగం సంగయ్య, నాయకులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 01)ః కుల్కచర్ల మండల కేంద్రంలో శనివారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల ఎంఆర్పీఎస్ సంఘం అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఆర్పీఎస్ నాయకులు నాగని వెంకట్రరాములు, అధికార ప్రతినిధి నల్లమల్ల మొగులయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూర్ వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి నాగరాజు, ప్రచార కార్యదర్శి గుండుమల్ల వెంకటయ్య, సలహాదారులు నాగని బిచ్చయ్య,మండల దళిత సంఘం నాయకులు నల్లమల్ల కృష్ణయ్య,నాగని ఎల్లయ్య, కామన్ పల్లి వెంకటయ్య, జెట్టిగళ్ళ వెంకటయ్య,లేగల లాలు,ఎం. రాములు,వెంకట్ నర్సింలు,బక్కని చంద్రయ్య, బాలకృష్ణ,భరత్ రెడ్డి,గ్రామ కార్యదర్శి భాను,కొమ్ము ప్రవీణ్,సాల్విడ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి...

- కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్



బహుమతులు ప్రధానం చేస్తున్న దేవి కిషన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 01)ః విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి దేవి కిషన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా దేవి కిషన్ మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంకేతిక అభివృద్ధితోనే భావితరాలకు ఉపాధిలో ఉజ్వల భవిష్యత్తు

## "పద్మశ్రీ డాక్టర్ ప్రహ్లాద రామారావు"






బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 01): సాంకేతిక అభివృద్ధితోనే భావితరాలకు ఉపాధిలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పద్మశ్రీ డాక్టర్ ప్రహ్లాద రామారావు అన్నారు. శుక్రవారం నాడు నాదర్ గుల్లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల ఎం.వి.ఎస్.ఆర్ జాతీయ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా ఇండియన్ మిస్సైల్ సైంటిస్ట్ మాజీ డిఆర్డిఓ చీఫ్ కంట్రోలర్ మాజీ డిఆర్డిఎల్ డైరెక్టర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ప్రహ్లాద రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రహ్లాద రామారావు మాట్లాడుతూ... శాస్త్ర సాంకేతిక అభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు పెరిగాయని పరిశోధనల ద్వారా వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, దానికి తగిన నైపుణ్యాలను యువత నేర్చుకోవాలని వారు కోరారు. 2047సం..వరకు ఇండియా శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రపంచంలోనే మొదటి స్థానాన్ని చేరుకుంటుందన్నారు. మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పివిఆర్ కశ్యప్ మాట్లాడుతూ... విద్యార్థులు సాధారణ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో సైన్సు దినోత్సవ ఉద్దేశ్యమని, అకడమిక్స్ తో పాటు శాస్త్ర సాంకేతిక విద్యారంగంలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవడం విద్యార్థుల బాధ్యతని, రాబోయే కాలంలో ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ప్రొఫెసర్ ఏఆర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ , సీనియర్ డీన్ ప్రొఫెసర్ వర్ధిని చుండూరు డీన్లు ప్రొఫెసర్ వేణుగోపాలరావు, ప్రొఫెసర్ ప్రసన్నకుమార్, హెచ్ఓడీలు ప్రొఫెసర్లు టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫేర్

## నారాయణ స్కూల్‌లో సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 01):విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫేర్ ఉపయోగపడుతుందని, వాటి ద్వారా విద్యార్థుల క్రియేటివిటీ బయటపడుతుందని నారాయణ స్కూల్ డిజిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు అన్నారు. జల్ పల్లి పురపాలిక పరిధి శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అనేక ప్రదర్శనలు తయారు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు, ఆర్ అండ్ డి హెడ్స్ శివరంజని, మహేశ్వరి, మీనా, కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్, వాణి, ప్రియాంక హాజరై విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికితీయడం లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం గురువుల బాధ్యత అని తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీలోని ప్రముఖులు విచ్చేసి విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రవికుమార్, ఏడి హరిబాబు, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, ఏవో రవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# బడంగ్‌పేట్‌లో లార్డ్స్ ఒలంపియాడ్‌లో విజ్ఞాన ప్రదర్శన




బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 01): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ లార్డ్స్ ఒలంపియాడులో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణంలో విజ్ఞాన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుందినీ విద్యార్థులు వారి వారి మేదస్సుకు తగ్గట్టుగా విజ్ఞాన ప్రదర్శన చేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని చాటుతూ, వాహనాల ప్రమాదాలను నివారించే టెక్నాలజీ, ఆహార అలవాట్లను చెపుతూ సాగిన ప్రదర్శన చూపర్లను అమితంగా పలువురును ఆకర్షించిందని అన్నారు. లార్డ్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... విజ్ఞానం,వైజ్ఞానిక, సాంకేతిక సామర్థ్యం ప్రతి విద్యార్థికి అత్యంత ఆవశ్యకత అని విద్యార్థులందరూ విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డీన్ సతీష్ కుమార్ తో కలిసి లార్డ్స్ ఒలంపియాడ్ ప్రిన్సిపల్ భానూరు శ్రీనివాస్ రెడ్డి వైజ్ఞానిక సాంకేతిక ప్రపంచంలో నిమగ్నమైన చిన్నారులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 01): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బడంగ్పేట్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ అధ్యక్షతో ఈ కార్యక్రమం నిర్వహించారు. గత వారం నుంచి సైన్స్ అధ్యాపకులు ఆన్లైన్లో క్విజ్ పోటీలు పోస్టర్ ప్రజెంటేషన్ సైన్స్ నిజజీవితంలో వర్క్ షాప్లు నిర్వహించారు. సైన్స్ విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్ ఈ సమావేశంలో సైన్స్ డే గురించి మాట్లాడుతూ... సైన్స్ లో సరియైన పరిశోధనలు వినియోగించుకుంటే దేశాభివృద్ధి ఎంతో దోహదం చేసినట్లు అవుతుందని అన్నారు. మానవాళి ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సైన్స్ పరిష్కారం చూపగలదని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామరాజు మాట్లాడుతూ... శాస్త్ర సాంకేతిక రంగాలు దేశ పురోభివృద్ధికి తోడ్పడతాయని అందుకు యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరెడ్డి నరసింహ రాజు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రసాయన శాస్త్ర అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవా



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 1): జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని కేసారం మాజీ సర్పంచ్ కాసుల రమేశ్‌గౌడ్ అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ లక్ష్మివెంకటేశ్వర స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో జాతర మహోత్సవంలో భాగంగా కేసారం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల రమేష్‌గౌడ్ భక్తుల కోసం ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మానవ సేవే మాదవ సేవా అనే కోణంలో పేదలకు సహాయం చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల ఆకలి తీర్చలన్న సంకల్పంతో అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మాణిక్యరెడ్డి, సీనియర్ నాయకులు బి.నర్సింలు, సీతారాం తదితరులు ఉన్నారు.

# ఈనెల 4న ఉపకరణాల పంపిణీ

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 1): కృత్రిమ అవయాల తయారీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో వయోవృద్దులు, దివ్యాంగులకు ఈనెల 4న చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్లు చేవెళ్ల సీడీపీవో హెప్సిబా తెలిపారు. వయో వృద్దులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, దివ్యాంగులకు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు, కాలిపర్స్, కృత్రిమ కాళ్లు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. చేవెళ్ల క్లస్టర్ పరిధిలోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాలకు చెందిన లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి వచ్చే వారు దివ్యాంగ ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డు తదితర ధ్రువపత్రాలు తీసుకుని రావాలని సూచించారు. శిబిరానికి హాజరైన వారిలో అర్హులను గుర్తించి అవసరమైన ఉపకరణాలు అందిస్తారని వెల్లడించారు.

# విజయవంతమైన రైతు అవగాహన కార్యక్రమం



ఆమనగల్లు,మేజర్ న్యూస్ (మార్చ్ 01)ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన రైతు అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసినది. వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సు, బడ్జెట్ ప్రాముఖ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం రైతుల కృషి అనే అంశంపై అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు అధికారులు ప్రధాని మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కుసుమ, ఆమనగల్లు ఏడిఏ శోభారాణి, ఆమనగల్లు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు శ్రీనివాస్ గౌడ్, అరుణకుమారి, రేణుక చక్రవర్తి, శ్రీలత, ఏ ఈ ఓ లు, వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి

## "ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల ఇన్చార్జి తోట్ల శ్రీనివాస్ మాదిగ"



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 01): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల ఇన్చార్జి తోట్ల శ్రీనివాసు మాదిగ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చు అని తీర్పు ఇవ్వడం అభినందనీయమని శ్రీనివాస్ అన్నారు. 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని అంకిత ఇస్తున్నామని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుప్రీంకోర్టు సాక్షిగా ప్రకటించారని అన్నారు. మాదిగ అమరవీరుల ఆశయం సాధించడం అంటే వర్గీకరణ విజయాన్ని మాదిగ జాతికి భవిష్యత్తు తరాలకు అందించడమేని అది నిజమైన నివాళి అవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఏ బి సి డి లుగా అమలు చేయాలని సంపూర్ణంగా శాస్త్రీయంగా ఎస్సీలలో 58 కులాలకు సమాన న్యాయం అమలు చేయాలని శ్రీనివాసులు మాదిగ ఆకాంక్షించారు.

# షాబాద్‌లో అమరవీరుల సంస్మరణ సభ

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అక్కమొల్ల జంగయ్య**

**- మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు**



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 01 ): శనివారం షాబాద్ మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘపోరాటంలో మీ త్యాగం వృదా కాలేదని ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో మాదిగ అమర వీరుల త్యాగం పలించిందని వర్గీకరణ సాధికారణలో వారి త్యాగాలు కూడా ఓ భాగమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగ,షాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు విశ్వ మాదిగ,ఎమ్మార్పీఎస్ షాబాద్ మండల అధికార ప్రతినిధి మల్కి ప్రవీణ్, సీనియర్ నాయకులు తొంట రామచందర్, సీనియర్ నాయకులు ఆశిగారి మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆర్కే నాగని,సీనియర్ నాయకులు గూడూరు శ్రీను,తొంట వెంకటేష్,అంబేద్కర్ సంగం మాజీ ప్రెసిడెంట్ అక్కమొల్ల అంజయ్య, ఎట్ల ఎర్రవల్లి ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ పుంటికూర వెంకటేష్, ముక్కు విశ్వం, ఆంజనేయులు, రామకృష్ణ, మహేష్, ఆశిగారి బాల్ రాజ్,రాజేందర్, జగన్, కృష్ణ, శ్రీను, రాములు,షాబాద్ అంబేద్కర్ యువజన సంఘం చైర్మన్ సతీష్,భరత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన కంటి వైద్య శిబిరం : డిప్యూటి డీంహెచ్‌వో విజయలక్ష్మి

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 01) : ప్రభుత్వ ఆదేశాల మేరకు 1 1రోజులుగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించే కార్యక్రమం విజయవంతగా ముగిసిందని డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 3508 మంది విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు కావలసిన కంటి అద్దాలు త్వరలోనే వారికి అందిస్తామని తెలిపారు. కంటి పరీక్షల కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఓక్కరికి ఆమె కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సూపరింటెండ్ డాక్టర్ విష్ణువర్దన్, డాక్టర్ మాధవిలత, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, డాక్టర్ సౌజన్య, డాక్టర్ పద్మలత, డాక్టర్ పుష్పలత, ఆప్తమాలజీస్టలు రమేశ్, నరేందర్ రెడ్డి , చంద్ర శేఖర్, ఆర్‌బిస్‌కె వైద్యులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ బర్కతుల్లా తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల మున్సిపాలిటీలో దామరిగిద్దను ఆదర్శంగా తీర్చిదిద్దా : మాజీ సర్పంచ్ వెంకటేశంగుప్తా



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 1): ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరిగిద్ద వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని దామరిగిద్ద వార్డులో రూ.10లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య కృషితో మరిన్ని నిధులు మంజూరు చేసి చేవెళ్ల మున్సిపాలిటీలో దామరిగిద్ద గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దానని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని వెల్లడించారు. దామరిగిద్ద గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు నర్సింలు, అంజయ్య, అనిల్, బోడ రమేష్, మల్లేష్, శేఖర్‌స్వామి, భీంరాజ్, కుమార్, వెంకట్ తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్‌లో ఏఐ విప్లవాన్ని నడిపిస్తున్న హైపర్లీప్ ఏఐ

## ఐటీ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్లో జరిగిన ఎఫ్టీసీసీఐ వాణిజ్య ప్రదర్శనలో, తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు స్థానిక స్టార్టప్ హైపర్లీప్ ఏఐ ని ప్రత్యేకంగా గుర్తించారు. ఈ కంపెనీ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని చిన్న మధ్యతరహా వ్యాపారాలకు అందుబాటులోకి తెస్తోంది. హైపర్లీప్ ఏఐ వ్యవస్థాపకుడు, సీఈఓ గోపి కృాఎష్ణ మాట్లాడుతూ, మా లక్ష్యం - ఏఐ సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలను మార్చివేస్తున్న ఈ సమయంలో, ఇది కేవలం పెద్ద కంపెనీలకే కాకుండా చిన్న వ్యాపారాలకు కూడా అందుబాటులో ఉండాలి. హైపర్లీప్ ఏఐ ద్వారా వ్యాపారాలు వారి ఏఐ అవసరాలను గంటల్లో, నెలల్లో కాకుండా నెరవేర్చుకోవచ్చు, అని తెలిపారు. శ్రీధర్ బాబు హైపర్లీప్ ఏఐ బూత్ను సందర్శించి, వివిధ ఏఐ సామర్థ్యాల ప్రదర్శనను వీక్షించారు. వారి ప్లాట్ఫామ్ నాలుగు ప్రధాన ఉత్పత్తులను అందిస్తుంది:1. టూల్స్: వ్యాపారాలు కంటెంట్ జెనరేషన్, డాక్యుమెంట్ సమరైజేషన్ వంటి సాధారణ పనులను ఆటోమేట్ చేయడానికి 500+ ముందే తయారు చేసిన ఏఐ టూల్స్2. అసిస్టెంట్స్: కంపెనీలు వారి బృాఎందాల కోసం 150+ ఏఐ-ఆధారిత అసిస్టెంట్లు వారి శిక్షణ, ఉత్పాదకత కోసం3. చాట్బాట్లు: వెబ్సైట్లపై లీడ్ జెనరేషన్, కస్టమర్ సపోర్ట్ కోసం ఏఐ-ఆధారిత చాట్బాట్లు. గోపి కృాఎష్ణ మరింత మాట్లాడుతూ భారతదేశంలో, ముఖ్యంగా తెలంగాణలో, మేము చాలా వ్యాపార అవకాశాలు చూస్తున్నాము. మా లక్ష్యం విద్య, రియల్ ఎస్టేట్, వాణిజ్యం మరియు వివిధ వ్యాపార సేవల వంటి రంగాలలో వ్యాపారాలకు సహాయం చేయడం. కంపెనీ నుండి వచ్చిన సమాచారం ప్రకారం, హైపర్లీప్ ఇప్పటికే వివిధ రంగాలలో అనేక కస్టమర్లను కలిగి ఉంది, ముఖ్యంగా విద్య సంస్థలు, రియల్ ఎస్టేట్ కంపెనీలు మరియు వృాఎత్తిపరమైన సేవల సంస్థలు. వారి ప్లాట్ఫాం కంపెనీలకు మానవ మధ్యవర్తిత్వం లేకుండా లీడ్ జెనరేషన్, కస్టమర్ సపోర్ట్ మరియు కంటెంట్ క్రియేషన్ వంటి రొటీన్ పనులను ఆటోమేట్ చేయడానికి అనుమతిస్తుంది.

# కారోబార్‌ల నూతన కమిటీ ఎన్నిక



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 01): కేశంపేట మండలంలోని పలు గ్రామాలలో విదులు నిర్వహిస్తున్న కారోబార్‌లు శనివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కారోబార్‌ల మండల కమిటీ అధ్యక్షునిగా వెంకటాపురం రవి, ఉపాద్యక్షునిగా కుమ్మరి పాండు, కార్యదర్శిగా బొల్గం ఉపేందర్‌గౌడ్, ప్రదాన కార్యదర్శి ఆవంచ బాలరాజ్, కోశాధికారి చే గూరు కృష్ణ, అధికార ప్రతినిధి పెబ్బె రాజేశ్వర్, సలహాదారులుగా బైండ్ల యాదయ్య, సూరమోని శివ, బేరి రమేశ్, మురళి, ఆంజనేయులు, శ్రావణ్, శ్రీను లను ఎన్నుకున్నట్లు ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 1): ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాల తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ శంషాబాద్ విబాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాశ్ అన్నారు.శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ అనుమతి లేకుండానే శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం 9వ,10వ తరగతులను నిర్వహిస్తుందన్నారు. ఇది వరకు చేవెళ్ల ఎంఈవో పురన్‌దాస్ పాఠశాలను తనిఖీ చేసి సీజ్ చేసిన యాజమాన్యం మళ్లి తరగతులు నిర్వహిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహిపాల్, ప్రదీప్, ప్రేమ్, ఆకాశ్, వెంకటేశ్, ప్రకాశ్, రాజేష్, అశోక్, రోహిత్, నితీష్, నరేష్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఎయిర్ పోర్ట్‌లో ప్రీమియం బిజినెస్ లాంజ్ ఫ్లైయర్స్ క్లబ్‌ను ప్రారంభించిన ఐస్ప్రౌట్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అధికంగా ప్రయాణాలలో ఉండే వ్యాపారస్తులకు విమానాశ్రయ అనుభవాన్ని విప్లవాత్మకంగా మారుస్తూ ఫ్లైయర్స్ క్లబ్ను ఐస్ప్రౌట్ ప్రారంభించింది. తరచుగా ప్రయాణాలలో వుండే వ్యాపారస్తులకు ఈ ఫ్లైయర్స్ క్లబ్ అధునాతనమెన మరియు సన్నద్ధమెన కార్యస్థలాన్ని అందిస్తుంది. యాత్రికులు పని చేయడానికి, సమావేశాలు నిర్వహించడానికి, సమావేశ కాల్లకు హాజరు కావడానికి లేదా విమానాశ్రయంలోని ఉత్పాదక కార్యాలయం లాంటి వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడానికి ఈ ఫ్లైయర్స్ క్లబ్ అధునాతనమైన మరియు అత్యున్నతంగా తీర్చిదిద్దబడిన కార్యస్థలాన్ని అందిస్తుంది, అత్యాధునిక ప్రైవేట్ మీటింగ్ రూమ్లు, హై-స్పీడ్ ఇంటర్నెట్, బిజినెస్-క్లాస్ సౌకర్యాలు మరియు అల్ ఫ్రెస్కో సీటింగ్ ఏరియాతో, ఫ్లైయర్స్ క్లబ్ ఫ్లైట్ కోసం వేచి ఉన్నప్పుడు కూడా ఉత్పాదకత ఎప్పటికీ ఆగదని నిర్ధారిస్తుంది. శీఘ్ర సమావేశం, సౌకర్యవంతమైన పని లేదా వ్యూహరచన చేయడానికి నిశ్శబ్ద స్థలం వంటి ఆధునిక వ్యాపార ప్రయాణీకుల అభివృాఎద్ధి చెందుతున్న అవసరాలను లాంజ్ తీరుస్తుంది. అదనంగా, ఫ్లైయర్స్ క్లబ్ నిపుణులకు సౌకర్యవంతమెన సహాయాన్ని అందించడానికి విమానాశ్రయ ప్రాంగణంలో వ్యక్తిగతీకరించిన ఆతిథ్య సేవను అందిస్తుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని, ఢిల్లీ, గోవా, ముంబై, అహ్మదాబాద్ మరియు భోగాపురంతో సహా భారతదేశంలోని ఇతర ప్రధాన విమానాశ్రయాలకు ఫ్లైయర్స్ క్లబ్ను విస్తరించేందుకు ఐస్ప్రౌట్ చర్చలు జరుపుతోంది.ఐస్ప్రౌట్- సీఈఓ సుందరి పాటిబండ్ల మాట్లాడుతూ తరచుగా ప్రయాణంలో ఉండే నిపుణులు ఎదుర్కొంటున్న సవాళ్లను మేము అర్థం చేసుకున్నాము. ఫ్లైయర్స్ క్లబ్ ప్రయాణానికి మరియు పనికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, విమానాశ్రయంలో ప్రీమియం, సౌకర్యవంతమెన మరియు పూర్తి సన్నద్ధమెన కార్యస్థలాన్ని అందిస్తోంది. ప్రతి ప్రయాణికుడు ఎక్కడ ఉన్నా, వృాఎత్తిపరమెన మరియు సమర్థవంతమెన పని వాతావరణానికి వీలు కల్పించేలా చూడటం ద్వారా వ్యాపార ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడమే మా లక్ష్యం అని అన్నారు.